నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం 26
ఏప్రిల్ 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# కూలీలకు ఎన్నికల పండుగ

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )** వేసవి కాలం ఎప్పుడు చూడనంత ఎండలు, కూలీలకు పని దొరకడం కష్టం గా మారిపోయిన సమయం. తమకు పస్తులు తప్పవని కూలీ జనం బాధ పడుతున్న సమయం లో భయం లేదు నేను ఉన్నానంటూ ఎన్నికల పండుగ వచ్చింది. దీంతో కూలీలు తమ కడుపు నింపుకోవడమే కాకుండా నాలుగు రూపాయలు డబ్బులు వెనుక వేసుకొంటున్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో ఎక్కువగా వ్యవసాయం పై ఆధారపడ్డ ప్రాంతం. జిల్లాలోని వ్యవసాయ కూలీలు సరిపోక పక్క జిల్లా లు, రాష్ట్రాల నుంచి సైతం వ్యవసాయ కూలీలను దిగుమతి చేసుకొనే జిల్లా ఇది. కానీ వర్షభావ పరిస్థితులు, వేసవి తో జిల్లా లోని అన్నీ జలాశయాలు అడగంటి పోయాయి. జిల్లా లోని అతిపెద్ద సోమశిల జలాశయం కూడా డెడ్ స్టోరేజ్ కి చేరుకుంది. దీంతో అన్నీ జలాశయాలలో నీరు అడుగంటి పోయింది. వ్యవసాయ శాఖ అధికారులు సైతం రెండో పంట గా వరి సాగు చేయవద్దు అని అన్నదాత లకు నేరుగానే చెబుతున్నారు. వరి పంట సాగు చేస్తే సాగునీటి భాద్యత తమది కాదని కష్టనష్టాలు అన్నదాతలే భరించుకోవాలని కట్టువుగా చెబుతున్నారు. మార్చి లో వరి కోతలు పూర్తి చేసిన అన్నదాత లు రెండో పంట ఏమి వేసుకోవాలనే ఆలోచన లో సాగును ఆలస్యం చేస్తున్నారు. రెండో పంట సాగు చేస్తే నారుమడులు, నారు వేతలతో దండిగా పని ఉంటుందని ఆశ పడిన వ్యవసాయ కూలీలకు నిరాశే మిగిలింది. ఇది ఇలాగే కొనసాగితే ఏప్రిల్, మే, నెలలో పస్తులు తప్పవని వ్యవసాయ కూలీలు ఆందోళన చెందుతున్నారు.

**ఎన్నికల పండుగ వచ్చింది......**






ఇదే సమయం లో పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు రావడం తో వ్యవసాయ కూలీలకు పండుగ వచ్చినట్లయింది. ఎన్నికల్లో ప్రచారాలు కోసం, ర్యాలీ ల కోసం రోడ్ షో ల కోసం ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ల కూటమి కి, వైస్సార్సీపీ పార్టీ లకు జనం అవసరమైంది. దీంతో ఖాళీ గా ఉన్నా వ్యవసాయ కూలీల పై రాజకీయ పార్టీ ల ద్రుష్టి మళ్ళింది. మొదట్లో రోజుకు 200రూపాయలు, బిరియాని, క్వాటర్ బాటిల్ ఇచ్చి వ్యవసాయ కూలీలను తెచ్చుకొని రాజకీయ పార్టీ లు తమ అవసరాలు తీర్చుకొంటున్నారు. వారం రోజులకే వ్యవసాయ కూలీలకు తమ డిమాండ్ అర్థమై, రాజకీయ పార్టీ ల అవసరం తెలిసి ఎండలో ర్యాలీ లు, ప్రచారం లో కష్టం తెలుసుకొని తమ రేట్లు పెంచారు. రోజుకు ఒక్కొక్కరికి 500రూపాయలు, భోజనం సదుపాయం, సాయంత్రం కి క్వాటర్ బాటిల్ ఇస్తేనే వస్తామని చెప్పడం తో గత్యంతరం లేక రాజకీయ పార్టీ ల వారు కూలీలు వారు చెప్పినట్లు ఇచ్చి తమ అవసరాలు తీర్చుకొంటున్నారు.

**వైన్ షాపు లు ఫుల్.......**

వ్యవసాయ కూలీలకు ఒక్కసారి గా డబ్బులు రావడం తో వారు వైన్ షాపు ల వద్దకు పరుగులు తీస్తున్నారు. దీంతో జిల్లా లోని వైన్ షాపు లు హౌస్ ఫుల్ అయిపోతున్నాయి. ఎన్నికల కమిషన్ వైన్ షాపు లకు టార్గెట్ లు పెట్టడం తో వారం రోజులు క్రితం వరకు సాయంత్రం కు మూత పడుతున్న వైన్ షాపు లు ప్రస్తుతం మధ్యాహ్నం మూడు గంటలకే మూతపడి పోతున్నాయి. అధికార పార్టీ ధైర్యం గా వ్యవసాయ కూలీలకు క్వాటర్ బాటిల్స్ ఇస్తున్నా, ప్రతిపక్ష కూటమి అభ్యర్థులు ఆ ధైర్యం చేయలేక క్వాటర్ బాటిల్ కు బదులు డబ్బులు ఇస్తుండడం తో వారికి ప్రచారం చేసిన కూలీలు వైన్ షాపు ల వద్ద గుంపులుగా ఉండి తమ మందు సర్ద తీర్చుకొంటున్నారు. ఎన్నికల పుణ్యమని తమకు పస్తులు బాధ తప్పి నాలుగు రూపాయలు వెనుక వేసుకొనే అదృష్టం వచ్చిందని వ్యవసాయ కూలీలు సంబరపడి పోతున్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా వృద్ధుడు నామినేషన్ దాఖలు

**వింజమూరు( మేజర్ న్యూస్)**ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామానికి చెందిన 73 సంవత్సరాల వయసు కలిగిన లెక్కల పెద్ద కొండారెడ్డి ఉదయగిరి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తానని తెలిపారు.పలుమార్లు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమై కార్యాలయాల



చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయానని ఇలాంటి పరిస్థితి ముందు రాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



**పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు**
**ఎన్నికల పరిశీలకులకు వివరించిన కలెక్టర్ హరినారాయణన్**

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఎన్నికల పరిశీలకులకు వివరించారు. గురువారం స్థానిక ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వ్యయ పరిశీల కులు, సాధారణ పరిశీలకులతో కలెక్టర్, ఎస్పీ సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో జిల్లాలో జరగనున్న ఎన్నిక లకు చేసిన ఏర్పాట్లను, జిల్లా భౌగోళిక పరిస్థితిని కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివ రించారు. జిల్లాలో నెల్లూరు పార్లమెంటరీ నియోజక వర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒకటిన్నర నియో జకవర్గం తిరుపతి పార్లమెంటు పరిధిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఓటర్లు 20,59,546 మంది ఉండగా పురుషులు 10,07,444 మంది, 10,51,891 మంది మహిళా ఓటర్లుగా ఉన్నారని వివరించారు. పూర్తిస్థాయి ఓటర్ల వివరాలు కొద్ది రోజులలోవస్తాయన్నారు.. 1444 పోలింగ్ లోకేషన్లు, 2470 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 14657మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వారిని ఎన్నికల విధులకు వినియోగిస్తున్నామని, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, వాలంటీర్లను ఎన్నికల విధుల్లో వినియోగిం చడం లేదని తెలిపారు. గత ఎన్నికలలో 79శాతం పోలిం గ్ నమోదు కాగా, ఈసారి 85శాతం పోలింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామ న్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, టెంటు, తాగునీరు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, ప్రతి పోలింగ్ లోకేషన్‌కు ట్రై సైకిల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారికి సహాయం కోసం ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ స్టూడెంట్స్‌ను వినియోగిస్తు న్నామన్నారు. 85 సంవత్సరాలు దాటిని వృద్ధులకు, దివ్యాంగుల కోసం ప్రతి గ్రామంలో రవాణా సౌకర్యం కోసం ఒక ఆటోను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికలలో వివిధ సెక్షన్ల క్రింద 1514 కేసులు పోలీసులు నమోదు చేశారని, 29 లక్షల విలువైన మద్యం, రూ.1.22 కోట్లు నగదు, ఉచితాలకు ఎంపిక చేసిన రూ.1.71 కోట్ల విలువైనవి గత ఎన్నికలలో సీజ్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల పటిష్ట నిర్వాహణకు 16మంది నోడల్ అధికారులను నియమించామన్నారు.

## ప్రచారంలో కాకర్ల ముందంజ.....



**ప్రజల్లో అనూహ్య స్పందన**
**విజయం తమదేనంటూ ఆశాభావం**

**వింజమూరు (మేజర్ న్యూస్)** ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం, బిజెపి, జనసేన, పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికలప్రచారంలో ముందంజలో ఉన్నారు. తమదైన శైలిలో ప్రచారం సాగిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.ప్రజల్లో అనూహ్యస్పందన కనిపిస్తుందని విజయం తమదేనంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.కాకర్ల సురేష్ గత రెండు సంవత్సరాలుగా కాకర్ల ట్రస్ట్ పేరిట అనేకమైన సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజలకు దగ్గరయ్యారు.యువతకు ఉపాధి కల్పించేందుకు డ్రైవింగ్ లో శిక్షణ మహిళలకు కుట్టు శిక్షణ,చేతివృత్తులతో పాటు తదితర కార్యక్రమాలే కాకుండా వ్యవసాయదారులకు స్ప్రేయర్లు అందజేయడం బాధితులకు ఆర్థిక సహాయం అందించడం కాకుండా అన్నింటికంటే ముఖ్యమైన వైద్య సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆరోగ్య సంజీవని రథం ద్వారా ప్రతి పల్లెకు వెళ్లి రోగులను పరీక్షిస్తూ వారికి ఉచితంగా మందులను అందజేస్తూ ఆరోగ్య సేవలను అందించిన ఘనత కాకర్లకే దక్కుతుంది. అదేవిధంగా ఆయన ట్రస్ట్ ప్రారంభంలోనే 25 సంవత్సరాలుగా తమ ట్రస్టు సేవా కార్యక్రమాలను అందిస్తుందని నియోజకవర్గంలో ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో పయనింపజేసి కృషి చేసేందుకు ఆయన ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఆయన తన యొక్క మేధావితనంతో ఎంతో ధనాన్ని సంపాదిస్తున్నప్పటికీ వాటిని వదిలేసుకుని జన్మభూమికి సేవ చేసి రుణం తీర్చుకోవాలని ఉత్తమ లక్ష్యంతో ముందడుగు వేసినట్లు తెలుస్తుంది. ప్రతి పల్లెలో ఆయన గడపగడపకు తిరుగుతూ ఎమ్మెల్యేగా గెలుపొందితే నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రతిపల్లెను అభివృద్ధి దిశగా ఉంచేందుకు కృషి చేస్తానని ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించమని కోరుతున్నారు.రాష్ట్ర అభివృద్ధి జరగడానికి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావలసి ఉందని అదే విధంగా జిల్లాను అభివృద్ధి పథంలో పయనంప చేసేందుకు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నియోజకవర్గ అభివృద్ధికి కాకర్ల సురేష్ ని తెలుగు దేశం పార్టీ గుర్తు అయిన సైకిల్ పై తమ అమూల్యమైన ఓటును వేయవలసిందిగా ఆయన కోరుతున్నారు. ఏ ప్రాంతానికి వెళ్ళినా ప్రజలు ఆయనకు నీరాజనాలు పలుకుతూ అపూర్వ స్వాగతాన్ని అందిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలు ఎలాంటి స్వార్థం లేకుండా సేవా కార్యక్రమాలను తమ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న ఆయన అధికారంలోకి వస్తే మరెన్నో కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని ప్రజలు ఆలోచిస్తున్నట్లు సమాచారం. అందుకు అనుగుణంగా ఆయన అడుగులు వేస్తూ ప్రజల మనసును గెలుచుకునేందుకు తమదైన శైలిలో వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నారు.

# నెల్లూరు నియోజకవర్గం

### జిల్లాలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు

### భారీగా నగదు, మద్యం స్వాధీనం

### ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ వెల్లడి



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సరైన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న వివిధ వాహనాల నుంచి భారీగా నగదు, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కె ఆరిఫ్ హఫీజ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి, ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎన్ఫోర్స్మెంట్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న చిన్నబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.3,19,990, నవాబ్ పేట పరిధిలో రూ.1,55,000, సంతపేట పరిధిలో రూ.4,42,000, వేదాయపాలెం పరిధిలో రూ.3,00,000, మనుబోలు పరిధిలో రూ.1,20,000, వి వి పాలెం పరిధిలో రూ.6,51,330 నగదు , సంగం పరిధిలో రూ.9,60,000 విలువ చేసే పాంప్లేట్స్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పోర్ట్ పరిధిలో ని పేకాట స్థావరంపై దాడి చేసి ఒకరిని అదుపులోకి తీసుకొని నగదు రూ.8750 నగదు ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హాఫీజ్ హెచ్చరించారు.

### గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### - నెల్లూరు వైసీపీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరును గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని ఆర్.ఎస్.ఆర్ మున్సిపల్ స్కూల్ గ్రౌండ్, ఏసీ సుబ్బారెడ్డి పార్కులను గురువారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. అక్కడ వ్యాయామం చేస్తున్న వారితో, వాకర్స్ తో ముచ్చటించారు. పార్కులు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలో ప్రజారోగ్యం, పారిశుధ్యంపై ప్రత్యక దృష్టి పెట్టి క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే నా ధ్యేయమని విజయసాయిరెడ్డి తెలిపారు..సుప్రభాత వేళ నెల్లూరు నగర వీధులు ఖాళీగా, చాలా ఆహ్లాదంగా అనిపిస్తాయని విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న కోమల విలాస్, నర్తకీ థియేటర్ వద్ద టీ దుకాణాలను సందర్శించి కాఫీ సేవిస్తూ స్థానికులతో కొద్దిసేపు ముచ్చటించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విజయసాయిరెడ్డి తోపాటు నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## - 2014 నుంచి 2019 ఎన్నో చేశా

### - రూ. 710 కోట్లతో 650 కి.మీ రోడ్లు వేశాం

### - అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్లు ఇస్తాం

### - జగన్ వస్తే యువత భవిష్యత్ అంధకారమే

### - యువతకు ఉద్యోగాలు రావాలంటే...మళ్లీ చంద్రబాబే రావాలి

### - మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేయండి

### - నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించండి

### - మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ

### - 3వ డివిజన్‌లో డోర్ టూ డోర్ నారాయణ ఎన్నికల ప్రచారం

### - నారాయణకి ఘన స్వాగతం పలికిన ప్రజలు



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**ఏ డివిజన్‌కెళ్లినా...ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారంటే... 2014 నుంచి 2019 వరకు నేను చేసిన అభివృద్ధి పనులేనని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో...ఆయన స్థానిక నాయకులతో కలిసి... నెల్లూరు నగరం 3వ డివిజన్ లోని మూడో మైలు, సాదావారిపాళెంలో డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నారాయణకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికెళ్లి టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకి వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో...ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో అప్పటి కార్పొరేటర్ శైలజ ఈ డివిజన్‌లో రోడ్లు అధ్వానంగా ఉండేవని...బాగు చేయాలని కోరారని...అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి రోడ్లు వేయడం జరిగిందని గుర్తు చేశారు. సుమారు రూ. 710 కోట్లతో నెల్లూరు సిటీలో 650 కిలోమీటర్ల రోడ్డును హై క్వాలిటీతో వేశామన్నారు. దుమ్ము లేకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే ఎండ్ టూ ఎండ్ రోడ్లు వేయడం జరిగిందని చెప్పారు. అందుకే ఈ డివిజన్‌లోని ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సార్...ఈ రోడ్లు మీరే వేశారని గుర్తు చేస్తుండడం నిజంగా చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎప్పటికైనా ప్రజలకు సేవ చేస్తే గుర్తు పెట్టుకుంటుంటారనే దానికి నిదర్శం ఇదేనని చెప్పారు. 2019 నుంచి ఎలక్షన్ కోడ్ రావడం వల్ల కేవలం ఒక కిలోమీటరు రోడ్డు మాత్రమే పెండింగ్‌లో ఉండిపోయిందని...అయితే దానిని కూడా ఈ ఐదేళ్లలో ఈ ప్రభుత్వం వేయకపోవడం దారుణమన్నారు. దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అదే విధంగా ప్రజలకి స్వచ్ఛమైన మంచినీరు అందించాలని డ్రింకింగ్ వాటర్ ప్లాంట్, బారా షహీద్ దర్గా, షాదీమంజిల్, ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు, అన్న క్యాంటీన్లు, పార్కులు ఇలా ఎన్నో ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. మైపాడు గేటు వద్ద తెప్పోత్సవానికి ఘాట్ నన్ను ఎవరూ అడగలేదని...కానీ వెంటనే అధికారులకి చెప్పి చేయించానని తెలిపారు. ఎందుకంటే...గోదావరి పుష్కరాలకి నేను కన్వీనర్‌గా ఉన్నానని, రూ. 2వేల కోట్లతో నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయమని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. అందుకనే మన నెల్లూరులో కూడా ఘాట్ ఉండాలని ఇరుకళలమ్మ ఘాట్, రంగనాయకులస్వామి ఘాట్, మైపాడు గేటు వద్ద ఘాట్ ఇలా 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులను ప్రజలు అడగకుండానే చేయడం జరిగిందని గుర్తు చేశారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరాలని 43వేల టిడ్కో ఇళ్లను షేర్‌వాల్ టెక్నాలజీతో ఎంతో అందంగా నిర్మించామని...వాటిని ఈ ప్రభుత్వం గత ఐదేళ్లు ఒక్కటి ఇవ్వకపోవడం కరెక్ట్ కాదన్నారు. నేను అధికారంలోకి రాగానే...ఫస్ట్ ప్రతీ పేదవాడి ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. అది కూడా వాటన్నింటిని బాగు చేయించి పేదలకి ఇస్తానని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన జరిగితే...రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఉద్యోగాలు రావని వైసీపీ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ప్రధానంగా ఉద్యోగాలు రావాలంటే...అన్నీ రంగాలు డెవలప్ కావాలన్నారు. రియల్ ఎస్టేట్ బాగా జరగాలని, అదే విధంగా వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని బాగా చేయాలని...అదే విధంగా అధికంగా రాష్ట్రంలో పరిశ్రమలు రావాలని వస్తేనే...ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇవన్నీ ఒక్క చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామని... ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ కి గుర్తుకి వేసి...గెలిపించాలని అభ్యర్థించారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

### వైసీపీ గెలుపు పేదల గెలుపు...

### - రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య....




**నెల్లూరు (మేజర్ న్యూస్)**సాటిలేని సామాజిక న్యాయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు...గురువారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో గల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆధార ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో బీసీ నాయకులు అయిన సిద్ధరామయ్య స్టాలిన్ నితీష్ లాంటి వారు ముఖ్యమంత్రి అయిన కేవలం ఉత్సవ విగ్రహాలయ్యారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంటి ధైర్యం చేయలేకపోయారన్నారు... పార్లమెంటులో ఎంపీ విజయసాయి రెడ్డి ,ఎంపీ ల ద్వారా బీసీ బిల్లు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు...

పేద ప్రజల్లో దేవుడిలా ఉన్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షాతిరేకం వెలువేరుస్తున్నారన్నారు....ఇతర రాష్ట్రాల ప్రజలు ఏపీ లాగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు ..అందరి చూపు ఆంధ్రప్రదేశ్ వైపే ఉందన్నారు..సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల కుటుంబ సభ్యుడు అయ్యాడు అన్నారు..

76 సంవత్సరాలుగా బీసీల పార్టీలు ఏమి చేయలేకపోయాయని పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు..

రాష్ట్రం లోనిపేద ప్రజల ప్రేమ, దేవుడి దయ జగన్మోహన్ రెడ్డికి పుష్కలంగా ఉన్నాయన్నారు .14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి పేదలకు మొండి చేయి చూపాడని చంద్రబాబును ఎద్దేవ చేశారు...చంద్రబాబుని అబద్దాలకోరని ప్రజలు విశ్వసిస్తున్నారు అన్నారు...జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో 11 మంది బీసీలకు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు...జిల్లా పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీల కోసం నిత్యం పోరాట వ్యక్తి అన్నారు...జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ డంఖా మోగించడం ఖాయమన్నారు...ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ సామాజిక న్యాయం లో దేశంలోనే రోల్ మోడల్ సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసి వారైనా బీసీలకు న్యాయం చేయడం లేదన్నారు..కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వై వి రామిరెడ్డి, జెడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, హరిబాబు యాదవ్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, ఖాజావలి ,కారు దుంపల లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు

### వైసిపి అభ్యర్థిగా నామినేషన్

### దాఖలు చేసిన ఖలీల్ అహ్మద్



**నెల్లూరు (మేజర్ న్యూస్)**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం అభ్యర్థిగా ఎండి ఖలీల్ అహ్మద్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. మొదటనెల్లూరు నగరంలోని రాజన్న భవన్ నుంచి రామమూర్తినగర్ నందు గల నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డిని కలిసి, ఆయన కార్యాలయంలో వేద పండితులు, ముస్లిం పెద్దలు, పాస్టర్ల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు.

అక్కడి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నగర నియోజకవర్గ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ కు అందజేశారు..

# కోవూరు నియోజకవర్గం

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చునాన్ని డాక్టర్ అహ్మద్ బాబు సూచించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అహ్మద్ బాబు డాక్టర్ వినయ్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రజలు డ్రైడేగా పాటించాలన్నారు. నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఇళ్ల వద్ద ఉన్న చెత్తను తడి పొడి చెత్తగా విడదీసి పంచాయతీ అధికారులకు అందించాలన్నారు. మలేరియా డెంగు తదితర వ్యాధులు వ్యాపించడానికి దోమలు కారణం అన్నారు. ప్రతి ఇంటి వద్ద దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ యాసీన్ అహ్మద్ ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:** పాతికేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ప్రజాధనం చేయడం తప్ప నియోజకవర్గానికి ఏమి చేసింది లేదని కోవూరు నియోజకవర్గ ఎన్ డి ఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థిగా తాను పనిచేస్తానని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఆమె ఇసుక పాలెం పంచాయితీ పల్లాపల్లి,గాయగుంట పోలి నాయుడు చెరువు ,తదితర గ్రామాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలతో మమేకమవుతూ ఆమె ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆమెకు నీరాజనాలు పలికారు. గుమ్మడికాయలు కొడుతూ హారతులు పడుతూ ఘనస్వాగతం పలికారు. ప్రజల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మొదటిసారిగా తాను ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తున్నాను అన్నారు .ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అవినీతికి తావులేని పాలన అందిస్తానన్నారు. తాము వ్యాపారాలు చేస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకెళుతున్నమన్నారు. అక్రమాలు చేసి కమిషన్లు తీసుకొని రాజకీయాలు చేయాల్సిన దుస్థితి తమకు పట్టలేదన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల ధ్యేయంగా పని చేస్తామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేల తాను కమిషన్లకు ఆశపడినని ఆ డబ్బుల్ని ప్రజలకు ఉపయోగిస్తాం అన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన తాగునీరు రోడ్లు డ్రైనేజీ ఇలా మౌలిక వసతులపైనే ప్రజలు ఫిర్యాదులు అందిస్తున్నారు అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి కి ప్రజల సమస్యలు పట్టలేదని ప్రశ్నించారు. పల్లాపల్లి గ్రామంలో ఆరు నెలల క్రితం అతిసారం ప్రబలి ముగ్గురు చనిపోవడం బాధాకరమన్నారు. ప్రజలను తాము అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. తమ ఇంటి వద్ద ఎప్పుడు తలుపులు తెరిచి ఉంటాయని ప్రజల సమస్యలు నేరుగా వచ్చి చెప్పుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి వెంకటేశ్వర్లు, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి,సూరా శ్రీనివాసులు రెడ్డి, పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, ఉప్పల మహేంద్ర, తాతా గోపి, కందికట్టు పెంచలయ్య ఉమామహేశ్వరరావు, బత్తల శ్రీనివాసులు, తిరుపాలు, ఎన్డీఏ కూటమి బిజెపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి రెడ్డి గెలిస్తే కోవూరులో అశాంతే...

### నిజమైన ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి

### నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి



**ఇందుకూరుపేట (మేజర్ న్యూస్)**గత ఐదేళ్ల కాలంలో ప్రతి పేదవాడి ఇంటికి అండగా నిలిచిన సీఎం జగన్ మోహన్ రెడ్డి నిజమైన ప్రజా నాయకుడని,మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండలంలోని కొత్తూరు,ఇందుకూరుపేట గ్రామాలలో పార్టీ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకూమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ బల్లీ కళ్యాణ్ చక్రవర్తి తదితరులతో కలిసి పాల్గొన్నారు..ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ అభ్యర్థులు డబ్బు సంచులతో వచ్చి కోవూరులో దిగిపోయారని అన్నారు..ఈ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి 500 కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని అంటున్నారని.వారు వస్తేకోవూరులో శాంతిని తీసుకొనిపోయి ఆశాంతిని తీసుకోచ్చే ప్రమాదం వుందని హెచ్చారించారు.ఎన్నికల ముందు వచ్చిన వేమిరెడ్డి దంపతులు ఎన్నికల అయ్యాక మీకు కనిపించరని హెచ్చరించారు.. అవినీతికి పాల్పడి అక్రమంగా సంపాదించిన వేమిరెడ్డి ప్రభాకర్ కి కూడా కేసులు ఉన్నాయని అతనేదో నీతిమంతుడులాగా లాగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు..ప్రశాంతి రెడ్డిని అదరిస్తే ఈ నియోజకవర్గంలో అశాంతి నెలకొనే ప్రమాదం ఉందన్నారు..కోవూరు నియోజకవర్గంలో నిత్యం ప్రజాసేవలో నిలిచిన నల్లపరెడ్డి కుటుంబానిదే గెలుపని స్పష్టం చేశారు..ఇప్పటి వరకు మీకు అండగా నిలిచిన ప్రసన్నకూమార్ రెడ్డి భవిష్యత్తులో కూడా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని తెలిపారు..మళ్లీ ప్రసన్నకూమార్ రెడ్డి గెలుస్తాడని ఇక్కడ ప్రజల స్పందన చూస్తేనే అర్థం అవుతుందని చెప్పారు..ప్రతిపక్ష నేతచంద్రబాబు నాయడుస్టేట్ లేవల్ మాయగాడుని,14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసి తన సొంత వర్గానికి తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు..ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరికి మంచి పరిపాలన అందిస్తున్నారని, పేద,బడుగు,బలహీన వర్గాలకే కాకుండా అగ్రవర్ణాలలోని పేదదకు అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అందేలా చూస్తున్నారని చెప్పారు

**సంక్షేమ పథకాలే మాకు శ్రీరామరక్ష**
**ప్రసన్నకూమార్ రెడ్డి**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు,కార్యక్రమాలను అమలు చేసారని పార్టీ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకూమార్ రెడ్డి అన్నారు. మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఈ సంక్షేమ పథకాలే మాకు శ్రీరామరక్ష అని చెప్పారు..వాలంటీర్స్ వ్యవస్థను సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి గ్రామస్థాయి నుండి ఈరోజు పరిపాలన సాగుతోందన్నారు... మా కుటుంబం 1961 నుంచి రాజకీయాల్లో ఉంది చాలామంది ముఖ్యమంత్రులుమతో పని చేశామని,జగన్ గారి లాంటి ముఖ్యమంత్రి ఇప్పటి వరకు చూడలేదన్నారు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వల్ల, నా వల్ల మీరు లబ్ది పొంది ఉంటేనే మాకు మరల ఓటు వెయ్యండి అని చెప్పిన మగాడు జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు.. ఎప్పటి నుండో ఈ నియోజకవర్గంలో కష్ట పడిన వారిని కాదని ఈ నియోజకవర్గానికి సంబంధం లేని ఇక్కడ వ్యక్తులకు ప్రతిపక్ష పార్టీ పోటీకి దించిందని మండిపడ్డారు..ఈ వేమిరెడ్డి దంపతులు డబ్బులు పంచడానికి సిద్దంగా ఉన్నారని డబ్బులు తీసుకుని వైఎస్ఆర్ సిపికే ఓటు వేయాలని ఆయన కోరారు..

**పార్టీలో చేరిన వాలంటీర్లు....**

కోవూరు నియోజకవర్గంఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలో ఈరోజు 20 మంది వాలంటీర్లు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మైపాడు(తూర్పు పట్టాపాలెం) గ్రామం నుంచి టీడీపీకి చెందిన 70 మంది కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందరికీ పార్టీ నేతలు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు..

## గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** గెలుపే లక్ష్యంగా ప్రజల సాక్షిగా ఎన్నికల ప్రచారాన్ని వైఎస్ఆర్సిపి కోవూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గురువారం మండలంలోని శ్రీ పురందర పురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపలో ప్రజలు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ప్రజల ఆదరాభిమానాలు మరువలేమన్నారు .ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదలందరూ జగన్ మోహన్ రెడ్డి వైపు ఉన్నారని ధనవంతులందరూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి వైపు ఉన్నారన్నారు. ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సంక్షేమ పథకాలకు శ్రీకారం పుట్టిన విషయం మీ అందరికి తెలుసు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బుచ్చిరెడ్డిపాలెం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామన్నారు. రోడ్లు డ్రైనేజీలు వేసి కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకొని పరిష్కరించని ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీలు చూడకుండా లబ్ధిదారులకు నేరుగా విజయవాడ నుంచి మీ అకౌంట్లో వేసిన వేసిన విషయం మీకు తెలుసు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా జగనన్న పథకాలు ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అధికారం కోసం మోసపూరితమైన మాటలు చెప్పడం ప్రజలను మోసం చేయడంలో చాలా జిట్ట అన్నారు. ఈ సందర్భంగా శ్రీ పురందర పురం గ్రామంలో పలువురు పార్టీలు చేరారు . పార్టీలో చేరిన వారికి 42 ప్రసన్నకుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ ప్రచార కార్యక్రమంలో చెర్లో సతీష్ రెడ్డి, టంగుటూరు మల్లారెడ్డి, విప్పకుంట విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీదేవి, మోర్ల మురళి, మోహన్, శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులను ఆశీర్వదించండి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** చంద్రబాబు నాయుడిని తప్పకుండా ముఖ్యమంత్రి ని చేసుకోవాలని తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాగులపాడు, బాపనపాడు, చెల్లాయి పాలెం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. సంక్షేమం అభివృద్ధి సమ పాలల్లో సమర్థవంతంగా చేయగలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. మనకు అనేక సంక్షేమ పథకాలు స్త్రీలకు ఉచితంగా బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం ప్రతి బిడ్డకు 15వేల రూపాయలు అందరికీ ఇవ్వబోతున్నారని తెలిపారు. యువకులకు ఉద్యోగ అవకాశాలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీ పెడతానన్నారు. అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజలు తక్కువ డబ్బులతో కడుపునిండా భోంచేసేవారని అవన్నీ మరల ప్రారంభిస్తారని తెలిపారు. బాపనపాడు రిచ్ ద్వారా ఎమ్మెల్యేకు అక్రమంగా డబ్బులు చెల్లిస్తున్నారని అది ప్రసన్నకు కమీషన్లు దండుకోవడం అలవాటైపోయిందని ఆమె తెలిపారు. ప్రసన్న కుమార్ రెడ్డి దగ్గర మోసపోయిన అప్పుల వాళ్లు 100 మంది వచ్చారని, అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు వచ్చారని వాళ్ల దగ్గర ప్రసన్న కుమార్ రెడ్డి దోచుకున్నది 600 కోట్లు అని తెలిపారు. సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న గ్రామ సమస్యలు పరిష్కారం కావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే బాపనపాడు నుంచి 50 కుటుంబాలకు పైగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి. సౌర శ్రీనివాసులు రెడ్డి, జడ్పిటిసి ప్రదీప, సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, ఎడం ప్రసన్న కుమార్ రెడ్డి, మురళి, తమ్మిరెడ్డి మల్లికార్జున, శంకర్, శివ, అందే ప్రత్యూష, పుట్ట ధనలక్ష్మి, సుమలత, కొత్తపల్లి బాలకృష్ణ, సొల్లేటి ప్రభాకర్, కడివేటి హరి రెడ్డి, సర్పంచ్ పెంచలయ్య, ఉమామహేశ్వరరావు, సుబ్బారావు, శ్రీధర్ శర్మ, వెంకటరత్నం, ఉప్పల మహేంద్ర, తాతా గోపి, వినయ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆత్మకూరులో "ఆనం", "వేమిరెడ్డి"లు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



### -విశేషస్పందన, అశేషస్వాగతం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరుపట్టణంలోని పలుప్రాంతాల్లో గురువారం తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీమంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక రవితేజ కళ్యాణమండపంవద్దనుండి ప్రత్యేక వాహనంలో ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు తూర్పువీధి, సత్రంసెంటర్, పంటవీధి, చావడిసెంటర్, పెద్దమశీదుసెంటర్, మేదరవీధి, క్రిస్టియన్‌పేటలమీదుగా బివిఎస్ఆర్ సెంటర్ వరకు ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వందలాదిమందితో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రచారంలో ప్రజలనుండి విశేషస్పందన లభించింది. అందరికీ తెలుగుదేశం అభ్యర్థులకు ఓట్లేయాలన్న కరపత్రాలను పంపిణీ చేస్తూ మైక్‌ద్వారా ప్రసంగాలు చేస్తూ ప్రచారం సాగింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా అధికసంఖ్యలో పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వందలాదిగా పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ప్రసంగించారు. ప్రజలు తమను ఆదరించి, ఆశీర్వదించి తెలుగుదేశంపార్టీ సైకిల్‌గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. గతంలో ఐదేళ్ళపాటు అనేక శాశ్వత అభివృద్ధిపథకాలు, మౌళికవసతులు, విద్య,వైద్యసంస్థలు ,వంతెనలు,రోడ్లు, మున్సిపల్,రెవిన్యూడివిజన్ కార్యాలయాలు తదితరాలు సాధించి ప్రజలకు సేవచేశానని, మళ్ళీ ఒక్కదపా అవకాశం ఇస్తే మిగిలిపోయిన పనులు చేస్తానని, అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. తనను, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే సేవాప్రదాత అయిన వేమిరెడ్డితోకలిసి తాను ఈప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు, చిరకాలప్రజావాంఛ అయిన నడికుడి-శ్రీకాళహస్తిరైలుమార్గం, పెండింగ్‌లో ఉన్న ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్‌కెనాల్ తదితరాలను పూర్తిచేయించి ప్రజలకు అంకితం చేస్తామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కిమ్స్‌హాస్పిటల్ డైరెక్టర్ తాళ్ళూరు గిరినాయుడు, నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి, సీనియర్ నాయకుడు చల్లా రవికుమార్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్. టిడిపి నాయకులు మోదేపల్లి పెంచలనాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తోట సుబ్బారావు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, ఖాజామస్తాన్,తోడేటి వెంకటయ్య, పి.రమణయ్య, చంద్రపాటి మంగమ్మ, పెళ్ళూరు సునీత, వడ్లమూడి వజ్రమ్మ, కోటేశ్వరమ్మ, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి కోసం సైనికుల్లా పనిచేస్తాం

### జనసేన ఇన్ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** కూటమి గెలుపు కోసం తాము సైనికుఎల్లా పనిచేస్తామని ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ అన్నారు.అనంతసాగర మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామంలో గురువారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా ఉదయగిరి రవి ని నియామకం చేశామన్నారు. నెల్లూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గెలుపు కోసం ప్రతి జన సైనికుడు యోధునిలా పనిచేస్తామని ఆయన అన్నారు. నూతన మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ జనసేన కార్యకర్తలతో కలిసి ఆనం గెలుపు కోసం తాము కృషి చేస్తామన్నారు.భరత్ మాట్లాడుతూ మేమంతా మీ వెంటే ఉంటామని అన్నారు. గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జే.పి రాయల్, సంగం, చేజర్ల, ఆత్మకూర్ టౌన్ పార్టీ ఇన్చార్జిలు, సురేంద్ర, వంశీ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బిజెపి నేతల ఇంటింటి ప్రచారం



**సంగం (మేజర్ న్యూస్):**నెల్లూరు తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం సంగం బిట్ 2 లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల పథకాలను ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీని ఆదరించి అభ్యర్థులు గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కోటు కరుణాకర్ రెడ్డి, కె.వి శేషయ్య, కాకు వెంకటేశ్వర్లు యాదవ్ , గంగిశెట్టి సత్యనారాయణ, కే శ్రీనివాస్ చౌదరి, ఎన్ శ్రీనివాసులు నాయుడు, కంటాభత్తిన శ్రీహరి రెడ్డి ,వెన్న శ్రీనివాసులురెడ్డి ,కోటువినీల్ రెడ్డి, శ్రీహరి యాదవ్, పెంచల బాబు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆత్మకూరులో కోలాహలంగా కాంగ్రెస్ అభ్యర్థిగా "చేవూరు" నామినేషన్





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి కోలాహలంగా ర్యాలీ నిర్వహించి తన నామినేషన్‌పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులతకు అందజేశారు. పూర్వపు జిల్లా కలెక్టర్, నేటి నెల్లూరు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కొప్పోలు రాజు, ఇతర నాయకులతో శ్రీధర్‌రెడ్డి స్తానిక కాంగ్రెస్ కార్యాలయం నుండి ఓ ప్రత్యేక వాహనంపై బయలుదేరి మున్సిపల్ బస్టాండువద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ర్యాలీ కొనసాగించారు. వందలాదిమంది కాంగ్రెస్, సిపిఎం నాయకులు,కార్యకర్తలు,ప్రజలతో ఈ ర్యాలీ కొనసాగించారు. బణాసంచామోతలతో, సాంస్కృతిక ప్రదర్శనలతో ఇరుపార్టీల జెండాలరెపరెపలతో వైశ్యాబజర్, సత్రంసెంటర్, మేదరవీధి, క్రిస్టియన్‌పేట, బివిఎస్ఆర్‌సెంటర్, ఎల్ఆర్‌పల్లిలమీదుగా మున్సిపల్ కార్యాలయంకు చేరుకున్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మధులతకు నామినేషన్ అందజేశారు. ఈసందర్భంగా కొప్పొలు రాజు, ఇతర కాంగ్రెస్ నాయకులు ప్రసంగిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డిని అందరూ ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ విజయం సాధించాక రాష్ట్రానికి ప్రత్యేకహోదా లభిస్తుందని, అన్నివర్గాల ప్రజలకు ప్రత్యేక సంక్షేమపథకాలు అమలు చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర,నియోజకవర్గ,మండల నాయకులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో బిసిల ఆత్మీయసదస్సును విజయవంతంచేయాలి -డాక్టర్ చిల్లూరు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్‌లో నియోజకవర్గ బిసిల ఆత్మీయసదస్సు జరుగుతుందని స్థానిక వైసిపి నాయకులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్, బిసినాయకుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్నిమండలాల బిసి నాయకులు, కార్యకర్తలు అధికంగా హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. సామాజికన్యాయం చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుంటారన్నారు. . బిసిలంతా తరలిరావాలని డాక్టర్ ఆదిశేషయ్య పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఆరుమంది నామినేషన్లు దాఖలు













**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో గురువారం నియోజకవర్గ శాసనసభా అభ్యర్థులుగా ఆరుమంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చేవూరు శ్రీధర్‌రెడ్డి, ఇండిపెండెంట్‌గా నాగేళ్ళ వెంకటభానుప్రకాష్, ఇండిపెండెంట్‌గా చెరుకూరు రంతు, విశ్వజనపార్టీ అభ్యర్థిగా బెల్లంకొండ వెంకటేష్, జాతీయజనసేన అభ్యర్థిగా నాగసాయి రామనారాయణరెడ్డి, ఇండిపెండెంట్‌గా ధనిరామనారాయణరెడ్డి తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులతకు అందజేశారు. ఈనెల 18వతేదీన నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా ఇప్పటికే యోగతులసి పార్టీ అభ్యర్థిగా నెల్లూరు కృష్ణారెడ్డి రెండు సెట్లు నామినేషన్‌లు దాఖలు చేసి ఉండగా సోమవారం ముగ్గురు ఆరునామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం నలుగురు, బుధవారం ఐదుమంది నామినేషన్లు దాఖలు చేశారు. చివరిరోజైన గురువారం ఆరుమంది నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 18మంది 26సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

## ఆత్మకూరుకు చంద్రబాబు రాక రేపే -ఆనం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరుకు ఈనెల27వతేదీ సాయంత్రం 4గంటలకు తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విచ్చేయనున్నారని మాజీమంత్రి, ఆత్మకూరు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆత్మకూరులో ఎన్నికల ప్రచారకార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విరివిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రామనారాయణరెడ్డి కోరారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## శ్రీ చెన్నకేశవ స్వామి వారి సన్నిధిలో కల్నల్ మద్దినేని ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరులో జరుగుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జరిగిన రథోత్సవం కార్యక్రమంలో కల్నల్ మద్దినేని అశోక్ బాబు సోదరుడు అరవింద్ బాబు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు స్వామి వారు రథంపై ఊరేగుతుండగా వారు ఊరోగింపులో పాల్గొన్నారు ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్ రెడ్డి స్వామి వారి దగ్గరకు కి సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించి తీర్థప్రసాదములు అందజేశారు అనంతరం శాలువా పూలమాలతో సన్మానించారు

## వింజమూరులో స్వతంత్ర అభ్యర్థి వేణుగోపాల్ ప్రచారం



**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా చెరుకూరి వేణుగోపాల్ అలియాస్ నాని గురువారం వింజమూరు బీసీ కాలనీలో ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన గడపగడపకు తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆశీర్వదించి గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి అవసరమైన త్రాగు మరియు సాగునీటి కోసం కృషి చేస్తానని త్రాగునీరు ప్రతి ఇంటికి అందించేలా కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా సోమశిల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత చెరువులను నింపి సాగునీటి కొరత లేకుండా చేస్తానని ఉదయగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు అలాగే పొగాకు వరి శనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించే కల్పించేందుకు విధంగా ప్రయత్నం చేస్తానన్నారు ఉదయగిరి కోటను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతానని తెలిపారు ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి ఎదుగుదలకు బాటలు వేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు మహిళలు ఉన్నారు

## తాటిచెట్ల ఖాజామియా మృతదేహం కి మేకపాటి నివాళి



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి మైనారిటీ నాయకుడు తాటిచెట్ల ఖాలేషా పెద నాన్న ఖాజామియా అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఖాజామియా మృతదేహం కి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుల ను పరామర్శించి అన్నివేళలా తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసరెడ్డి, తాడిచెట్ల కాలేశా, నజీర్, పల్లాల కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

# టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించండి..

## మండల టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి



**జలదంకి, మేజర్ న్యూస్ :-** మే 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా కాకర్ల సురేష్ ని పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లని ఆశీర్వదించాలని ఇలదంకి మండల టిడిపి కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి కోరారు. జలదంకి గ్రామంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. టీడీపి కన్వీనర్ పులుగుంట మధు మోహన్ రెడ్డి, పంచాయతీ ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండా రెడ్డి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, నిమ్మకాయల మురళి యాదవ్ టిడిపి నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు. తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదన్నారు. డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు చేయూతనిధులు బటన్ నొక్కి నాలుగు నెలలు అయినా కూడా అందలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వింత సుబ్బారెడ్డి, గ్రంధి రాజగోపాల్ గుప్తా, కూరపాటి సుధాకర్ రెడ్డి, ఇస్కా కరుణాకర్ రెడ్డి, సురే చిన్న తిరుపాల్ రెడ్డి, దేవరపల్లి రవిచంద్ర రెడ్డి, కూరపాటి దయాకర్ రెడ్డి, వాకా శ్రీనివాసుల రెడ్డి, ముడి కిషోర్ రెడ్డి, మారు బోయిన నారాయణ యాదవ్, ఏగూరి రఘు, ఒంగోలు భాస్కర్, జనసేన నేతలు తోట మురళి, జానీ బాయ్ బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలేరియా పై అవగాహన కార్యక్రమం



**జలదంకి, మేజర్ న్యూస్ :**జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు అధ్యక్షతన మలేరియా జ్వరం వ్యాప్తి చెందు విధానం పై వైద్య ఆరోగ్య సిబ్బందికి మరియు ఆసుపత్రి విచ్చేసిన రోగులకు ఈ వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగినది. మురికి నీటిలో పెరిగే ఆడెనాఫిలస్ దోమ కాటు వలన మలేరియా వ్యాధి వస్తుందని తెలియజేశారు. దీనివలన రోగికి తీవ్రమైన చలి జ్వరముతోటి రమేనా రక్తహీనతకు గురి అయ్యి మరణానికి దారి తీయవచ్చు అని తెలియజేశారు. ప్రజలందరూ ఇంటి ముందు ఇంటి పరిసరాలలో ఎలాంటి మురికి నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మరియు సాయంత్రం వేళల్లో ఇంటిముందు వేప ఆకు పొగ పెట్టుకోవడం మరియు ఇంటి కిటికీలకు తలుపులకు మెస్ లు కట్టించుకోవడం మరియు దోమకాటుకు గురికాకుండా దోమతెరలు వాడుకోవడం ద్వారా దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఎవరికైనా జ్వరం ఉన్నట్టయితే వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవడం ద్వారా మలేరియా వ్యాధి నిర్ధారణ సకాలంలో చేసుకోవడం వల్ల పూర్తిగా చికిత్స అందించడం ద్వారా ఈ వ్యాధికి గురికాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అర్.సోమేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్. హరిప్రసాద్, ఫార్మసిస్ట్ కోటేశ్వరరావు మరియు ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందాలంటే వైసీపీకి ఓటు వేయాలి.

### మేకపాటి నిహారిక



**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఆయన కోడలు నిహారిక రెడ్డి పట్టణంలోని షబ్బీర్ కాలనీ, దిలవార్భావి వీధి లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్ద మస్తానీ ఉప సర్పంచ్ ముత్తుజా హుస్సే గానుగపెంట శ్రీనివాసులు రెడ్డి నాయకులు ఉప్పుటూరు శ్రీనివాసులు ఉప్పుటూరి వెంకటాద్రి జెబి ఎస్ దాని ఎంఎ సలీం టింకర్ బాబు గడియాల్చి యస్ దాని తదితరులు పాల్గొన్నారు

## ఉదయగిరిలో 41నామినేషన్లు



**ఉదయగిరి మేజర్ న్యూస్.**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ పూర్తయినట్లు ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేశ్ ప్రేమ్ కుమార్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. 18వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించినట్లు చెప్పారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థుల నుంచి 41 సెట్ల నామినేషన్లు అందాయన్నారు. 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుందన్నారు.

## ఉదయగిరి మండల సర్వసభ్య సమావేశం వాయిదా



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి మండల సాధారణ సర్వ సభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ తెలిపారు. వాయిదా పడిన ఈ సమావేశం త్వరలో తేదీ ప్రకటించి మండల సమావేశం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల శాఖ అధికారులు హాజరయ్యారు. ఎన్నికల సమయంలో అధికారులు ఎన్నికల నిబంధనలకు లోబడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా కాకర్ల నామినేషన్



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి అసెంబ్లీ జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కాకర్ల సురేశ్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఉదయగిరి నామినేషన్ కేంద్రంలో తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కు అందజేశారు. తాను ఉదయగిరి ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యానన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి పట్టణంలో మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. గండిపాలెం పీహెచ్ సి వైద్యాధికారులు శివ కల్పన, వినీత, మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషాద్ బాబు, హెచ్ఐ వెంకటసుబ్బయ్య, సిహెచ్వో శివకుమారి వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ చేశారు. దోమలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించ్చారు.

# కళ్యాణోత్సవంబిబిబి నేత్రపర్వంగా రథోత్సవం

## గోవింద నామ స్మరణతో మార్మోగిన రథోత్సవం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు లోని ఎర్రబల్లి పాలెంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది అదేవిధంగా రథోత్సవం నేత్రపర్వంగా జరిపించారు స్వామివారిని అమ్మవార్ల కు ఉదయాన్నే ఉభయ కర్తలు సమర్పించిన పూజా సామాగ్రి మరియు పట్టు వస్త్రాలను అందుకుని ప్రత్యేక అభిషేకములు పూజా కార్యక్రమాలను జరిపించారు స్వామి వారిని అమ్మవార్లను గజవాహనంపై ఉత్సవం గా ఉరేగిస్తూ కళ్యాణ వేదికకు చేర్చారు మార్గమధ్యంలో భక్తులు ఏర్పాటు చేసిన చలవ పందిళ్లలో సేదతీరుతూ భక్తుల నైవేద్యాలను స్వీకరిస్తూ స్వామివారి ముందుకుసాగారు బాణాసంచా పేలుళ్ళతో మంగళ వాయిద్యాలతో భక్తుల గోవింద నామ లతో స్వామి వారు కళ్యాణ వేదిక కు చేరుకున్నారు కళ్యాణ వేదిక వధూవరులు ఎదురెదురుగా అధిష్టింప చేశారు వేద పండితులు సాంప్రదాయబద్ధంగా శాస్త్రయుక్తంగా వేద మంత్రాలతో కళ్యాణ తంతును నిర్వహించారు హిందూ ధర్మ వివాహ ఘటన శాస్త్రోక్తకంగా జిలకర బెల్లం వధూవరులకు ఒకరిపై ఒకరి తలపై ఒకరు ఉంచి మంగళసూత్రాన్ని భక్తులకు చూపుతూ ఆ తంతు నిర్వహించారు తదుపరి ముత్యాల తలంబ్రాలను పోయించారు మాల మార్పిడి ముత్యాలతో నృత్యం చేస్తూ స్వామివారి మాలను అమ్మవారికి అమ్మవారి మాలలను స్వామివారికి ద రింప చేశారు ఈ ఘట్టం భక్తులకు ఆనంద పరవశం కలిగించింది అనంతరం భక్తులకు తలంబ్రాలు తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు తదుపరి స్వామివారు అమ్మవారు పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తూ ఆలయాన్ని చేరుకున్నాడు

**నేత్రపర్వంగా రథోత్సవం**

కళ్యాణోత్సవం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది కళ్యాణోత్సవ తదుపరి గ్రామోత్సవం జరిపించుకుని స్వామి వారు రథం పై ఊరేగింపు కై సిద్ధమయ్యారు మునగాల వెంకట రత్నం జ్ఞాపకార్థం జ్ఞాపకార్థం సురేష్ చెక్క గురు సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా స్వామివారి పూజా సామాగ్రిని ఆలయానికి చేర్చారు వారు చేర్చిన సామాగ్రితో స్వామివార్లను ప్రత్యేకంగా పూజలు నిర్వహించి సర్వాంగ సుందరంగా అలంకరించి పీఠంపై ఉంచారు రథాన్ని రంగురంగులతో కనువిందు కలిగేటట్లుగా అలంకరించారు ఆ రథంపై స్వామివారి పీఠాన్ని ఉంచారు రథానికి ప్రత్యేక పూజలు జరిపి ఎలాంటి ఆటంకాలు కలగకుండా నిర్విఘ్నంగా రథోత్సవం జరగాలని కోరుకుంటూ గుమ్మడి కాయలు దిష్టి తీసి కొట్టారు వెంటనే వేద పండితులు రథం పై ఆసీనుడై రథం ముందు కదిలేందుకు స్వామి వారి జెండాను ఉపారు రథాన్ని లాగేందుకు యువత పోటీలు పడి ముందుకు వచ్చారు రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు డి.ఎస్.పి వెంకటరమణ కలిగిరి సిఐ ఫిరోజ్ ఇతర పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు గోవింద నామాలు జై చెన్నకేశవ జై జై చెన్నకేశవ అంటూ మంగళవాయిద్యాల నడుమ రథాన్ని ముందుకు లాగారు దారిపొడవునా భక్తులు అశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు అసలే ఎండ వేడిమి ఎక్కువ కావడంతో భక్తుల దాహార్తిని తీర్చేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ రస్నా పెరుగన్నం మంచినీరు పులిహోర తదితర వాటిని భక్తులకు అందుబాటులో ఉంచారు భక్తులకు ఎండ తాకిడి నుండి తప్పించుకునేందుకు ట్రాక్టర్లతో నీటిని రహదారి వెంబడి చల్లించారు ప్రతి కూడలి నందు భక్తులు స్వామివారికి కాయ కర్పూరం గుమ్మడి కాయలు పగులగొట్టి మొక్కులు తీర్చుకున్నారు స్వామి వారు తన చల్లని చూపులతో భక్తులకు దర్శనభాగ్యం కలిగిస్తూ కదిలి వెళ్లారు ఈ కార్యక్రమాలను స్వామివారి భక్త బృందం ఆలయ ఈవో మల్లికార్జున రెడ్డి ధర్మకర్త జి వెంకట రమణ రెడ్డి సుదర్శన్ రెడ్డి లు పర్యవేక్షించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కావలి డిఎస్పి వెంకటరమణ కలిగిరి సీఐ వింజమూరు ఎస్సై సిహెచ్ కోటిరెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమానికి వింజమూరు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని కనులారా తిలకించి కాయ కర్పూరం చెల్లించి ముక్కులు చెల్లించుకున్నారు

## ఐఐటి జె ఈ ఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో నారాయణ విజయభేరి.




**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్:**ఐఐటి జె ఈ ఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో నారాయణ విజయభేరి మోగించింది. నిన్న ఇంటర్, ఇవాళ ఐఐటి జేఈఈ మెయిన్స్ పోటీ పరీక్షల్లో నారాయణది అగ్రస్థానం అని మరోసారి నిరూపితమైనది. ఐఐటి జేఈఈ మెయిన్స్ జాతీయ స్థాయిలో జనరల్ కేటగిరీలో 1 వ ర్యాంకుతో పాటు,5,6,7,8,10 వంటి అత్యుత్తమ ర్యాంకులు జాతీయ స్థాయిలో, జనరల్ కేటగిరీలో 10లోపు 6 ర్యాంకులు సాధించారు. నెల్లూరు నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్థులు జనరల్ కేటగిరిలో షేక్ సూరజ్ 17 వ ర్యాంక్, యం .లావణ్య చంద్రిక 1028 వ ర్యాంక్, బి. రితేష్ రెడ్డి 1269 వ ర్యాంక్, ఎ. శ్రీనికేష్ 1475 వ ర్యాంక్, జె .చరిత సాయి సుష్మ 1738 వ ర్యాంక్,పి. సాయి నితీష్ 1741 వ ర్యాంక్, బి. అభితేష్ 3685 వ ర్యాంక్, ఎస్ హరి చరణ్ తేజ 4088 వ ర్యాంక్,యం. శ్రీరామ్ సుహాస్ 4481 ర్యాంకులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి నారాయణ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

## జెఈఈ మెయిన్ ఫలితాలలో విశ్వ సాయి ప్రభంజనం.



**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్:**జెఈఈ మెయిన్ ఫలితాలలో విశ్వ సాయి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు, 71 మందికి పైగా జాతీయ స్థాయిలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విశ్వ సాయి కళాశాల చైర్మన్, డాక్టర్ ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ యం .దివ్యశ్రీ 97.82 పర్సంటైల్, సిహెచ్ వెంకట యశ్వంత్ 97.52 పర్సంటైల్, సాధించారని, అంతేకాక 15 మంది 90 పర్సంటైల్ కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారని, తెలిపారు. ఈ విజయాలకు కారణమైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వ సాయి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాన్నకు ఓటేయండి... వైసీపీకి బుద్ధి చెప్పండి-ఆనం కైవల్యా రెడ్డి



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** నాన్న ఆనం కు ఓటేయాలని, మేకపాటి కి, వైసిపి పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆనం కైపల్యా రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలం సోమశిల లో గురువారం రెండో రోజు టిడిపి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఉదయం మత్స్య కాలనీ, హిల్ కాలనీ లో మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత, సీనియర్ నాయకులు ఉప్పల విజయ్ కుమార్, యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో ఆమె కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాటలు కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపిన వ్యక్తి తన తండ్రి ఆనం రామనారాయణ రెడ్డి అని ఓటుతో ఆశీర్వదించాలని ఆమె అభ్యర్థించారు. గడపగడపకు వెళ్లి టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం యోగు పెంచలయ్య గృహంలో కార్యకర్తలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి మరల ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ప్రచారానికి ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి, వద్దిబోయిన లక్ష్మిరెడ్డి, కొప్పాల నరసింహులు, షేక్ జిలాని భాష, జనసేన మండల అధ్యక్షుడు ఉదయగిరి రవి, భరత్, పిండిక శ్రీను, గువ్వల పెంచలయ్య, జంజం నారాయణ, పోకల శ్రీనివాసులు రెడ్డి, మునగపాటి ప్రదీప్ రాజు, దొమ్మరాజు ఓబుల రాజు, ముక్కు నాగరత్నం, ముక్కు పుల్లయ్య, ఉదయగిరి శ్రీకాంత్, గుడిపాటి వేణు, టిడిపి, జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## టిడిపి కార్యాలయంలో చేరికలు.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన బోగోలు మేజర్ పంచాయతీకి చెందిన బోగిరి ప్రభాకర్ ఆధ్వర్యంలో పలువురు గురువారం పసుపులేటి గూటిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పి.వేళాంగినిని, కే. ప్రభావతి, వై.వేళాంగినిని, ఎస్. శాంతి ప్రియ, పి. శివకుమార్, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి బోగోలు మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## ఉదయగిరి స్వతంత్ర అభ్యర్థిగా చేజర్ల నామినేషన్ దాఖలు



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి స్వతంత్ర అభ్యర్థిగా చేజర్ల సుబ్బారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కు చివరి రోజు కావడంతో ఈ మేరకు స్వతంత్ర అభ్యర్థిగా ఉదయగిరి మాజీ మండల వైసీపీ కన్వీనర్ చేజర్ల సుబ్బారెడ్డి వైసీపీకి మద్దతుగా నామినేషన్ దాఖలు చేశారు. ఈయన వెంట ఉదయగిరి వైసీపీ మండల అధ్యక్షులు గానుగపెంట ఓబుల్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు యాదవ్ తదితరులు ఉన్నారు.

## మొత్తం చివరి రోజు 20నామినేషన్ల దాఖలు





**ఉదయగిరి మేజర్ న్యూస్.**జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఉదయగిరి అసెంబ్లీ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం చివరి రోజు అయిన గురువారం 20నామినేషన్లు దాఖలు అయ్యాయి టిడిపి అభ్యర్థులుగా కాకర్ల సురేష్ బాబు రెండు సెట్లు కాకర్ల సునీల్ నాలుగు సెట్లు వైసిపి అభ్యర్థులుగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మేకపాటి అభినవ్ రెడ్డి ఒక్కొక్క సెట్టు దాఖలు చేశారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దుద్దుకూరు రమేష్ నాయుడు పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా నల్లపనేని వెంకటేశ్వర్లు జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా కాకర్ల సురేష్ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా పుష్పాంజలి ఒకటి చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా చేజర్ల సుబ్బారెడ్డి,దొంతి రెడ్డి నరసింహారెడ్డి,లెక్కల కొండయ్య,తుమ్మల కిరణ్ బాబు, రాయపాటి సాంబయ్య,దుద్దుకూరి రమేష్ నాయుడు నామినేషన్లు దాఖలు చేశారు గురువారం వరకు జరిగిన నామినేషన్ల స్వీకరణ పర్వంలో మొత్తం 22 మంది అభ్యర్థులు 41 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు

# సర్వేపల్లి నియోజకవర్గం

## కార్పొరేషన్ నిర్దేశకాలను ఆసుపత్రుల్లో అమలు చేయండి

### - ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**ప్రజారోగ్య పరిరక్షణకై నెల్లూరు నగర పాలక సంస్థ సూచించిన నిర్దేశకాలను నగర వ్యాప్తంగా అన్ని వ్యాపార కేంద్రాలు, విద్యా వైద్య సంస్థలు, వాణిజ్య కార్యాలయాల్లో తప్పనిసరిగా అమలు చేయాలని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ సూచించారు. డాక్టర్ రామచంద్రా రెడ్డి ప్రజా వైద్యశాలను డాక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ లైసెన్స్, ఎన్. ఓ.సి సెర్టిఫికెట్, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను వైద్యశాల ప్రాంగణంలో పరిశీలించి మరింత మెరుగైన చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. హాస్పిటల్ లో రోగులకు అందుతున్న మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ ను డాక్టర్ పరిశీలించారు. బయో మెడికల్ వేస్టేజ్, జనరల్ వేస్టేజ్ డిస్పోజల్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం వైద్యశాలలోని ఆపరేషన్ గదులు, ఔట్ పేషంట్, ఇన్ పేషంట్ విభాగాలు, వెయిటింగ్ హాల్, జనరల్ వార్డులను డాక్టర్ పరిశీలించారు. వంటగది, డైనింగ్ హాల్, బాత్రూంలు, తాగునీటి సదుపాయం తదితర అంశాలను డాక్టర్ పరిశీలించి వివిధ సూచనలు జారీ చేశారు.

## వైఎస్సార్సీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు :

### ఎమ్మెల్యే మేకపాటి



**చేజర్ల, మేజర్ న్యూస్:**వైఎస్సార్సీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుని సంక్షేమాన్ని ప్రతి ఒక్కరి జీవితంలో కొనసాగించుకుందామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.గురువారం చేజర్ల మండలం పెరుమాళ్లపాడు, పెళ్లేరు, తూర్పుపల్లి, రెడ్డివారికండ్రిక, పుల్లనీళ్లపల్లి, తూర్పుకంభంపాడు, కాకివాయి, కండాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికలప్రచారం నిర్వహించారు. అభిమానులు, ప్రజల ఆత్మీయ ఆదరాభిమానాల మధ్య ముమ్మరంగా ప్రచారం సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి ప్రజలకు జగన్ ప్రభుత్వం చేసిన మేలును, అభివృద్ధిని కూలంకషంగా వివరించారు. మరింత అభివృద్ధి కోసం వైఎస్సార్సీపీని ఆదరించాలని అభ్యర్థించారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చి ఎన్నికల మెనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పారన్నారు. జగనన్నను గెలిపించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పార్థసారథి మండల వైసీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, మాలకొండ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవీంద్ర నాయుడు మరియు ఆ గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# విధ్వంస పాలనే వైసిపి ప్రభుత్వం పని

### ఆనం రామనారాయణ రెడ్డి

### ఏఎస్ పేటలో వేమిరెడ్డి ఆనంల ఎన్నికల ప్రచారం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా విధ్వంస పాలనతోనే వైసిపి ప్రభుత్వం పరిపాలన సాగించారనిమాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు గురువారం మండల కేంద్రమైన ఏఎస్ పేట గండువారిపల్లి అనుమసముద్రం గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణ రెడ్డికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు భారీ యజమాలతో పలు సెంటర్లలోఘన స్వాగతం పలికారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆ పాలన ను అంతమొందించాలని ప్రజలను కోరారు వైయస్సార్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా ఉన్న విజయ్ సాయి రెడ్డి16 మాసాలు జైలుకెళ్ళి బయటికి వచ్చి విషపూరిత మద్యాన్ని తయారుచేసే కంపెనీలు పెట్టి డబ్బులు దోచుకునే వ్యక్తి ఒకరని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న వ్యక్తి రోడ్లు వేయకుండానే ప్రజాధనాన్ని దోచుకుని టోల్ వసూలు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేసులు సైతం పెట్టించుకున్న వ్యక్తి ఒకరని ఎద్దేవా చేశారు ఏ ఎస్ పేట నగర కన్ సెంటర్ నుండి ఆనకట్ట వరకు రోడ్డు విస్తరణ పనులు అంటూ ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి విధ్వంసం చేశారే తప్ప ఏ అభివృద్ధి పనులు చేయలేదని పేర్కొన్నారు అలాగే మండలంలో రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు పదేళ్ల క్రితం చేసిన పనులు తప్ప మరి ఏమీ అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల ప్రణాళిక ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున ఒక్కరు ఉన్న ఇద్దరు ఉన్న ముగ్గురు ఉన్న అందజేయడం జరుగుతుందన్నారు ప్రతి రైతుకి ఏటా 20 వేల రూపాయలు రైతు భరోసా ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు దీపం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు కల్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తాళ్లూరు గిరినాయుడుకాటంరెడ్డి రవీంద్రారెడ్డి ఏ ఎస్ పేట మండల కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడుకాటంరెడ్డి నరసింహారెడ్డి మండల టిడిపినాయకులు నంది వివేకానందారెడ్డి ఏ ఎస్ పేట సర్పంచ్ షేక్ జిలాని భాష మాజీ ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఖాజా మియా నీలం గోవిందయ్య షేక్ ఖాదర్ బాషా పులిమి సుధాకర్ రెడ్డివివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీల మీదనే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిన ఘనుడు కాకాని : మాజీ మంత్రి సోమిరెడ్డి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం నరుకూరు, కొత్తపాలెం గ్రామాలలో మాజీ మంత్రి కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి పై విమర్శనాస్త్రాలు సంధించారు. మట్టి, గ్రావెల్, క్వార్ట్స్ మాఫియా ద్వారా వేల కోట్లు దోచుకున్నాడని నేను ఆస్తులు అమ్ముకొని రాజకీయం చేస్తే కాకాని రాజకీయం ద్వారా ఆస్తులు సంపాదించారని విమర్శించారు. నరకూరు గ్రామంలో 15 మంది మీద అక్రమ కేసులు పెట్టించాడని ఎస్సీల మీదనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించిన కనుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు.ఎన్నికల్లో ఓట్ల కోసం సుమారు రెండు కోట్ల 60 లక్షల విలువైన అక్రమ మద్యాన్ని తరలించింది నువ్వు కాదా కాకాని అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ప్రతిఘటన సినిమాలోని విజయశాంతి మాదిరిగా తిరగబడి కాకానిని ఈ నియోజకవర్గం నుంచి తరిమివేయాలని పిలుపునిచ్చారు. గత 40 సంవత్సరాలుగా సర్వేపల్లి నియోజకవర్గాన్నే నమ్ముకున్న నన్ను ఈసారైనా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు భూమి సురేంద్ర, టిడిపి మండల అధ్యక్షులు సన్నా రెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్, ఎంపీటీసీ కొణతం రఘుబాబు, బిజెపి సీనియర్ నాయకులు అన్నం శ్రీనివాసులు, పాకం వెంకయ్య, బిజెపి మండల అధ్యక్షులు తుళ్లూరు జనార్ధన్, వేళ్లపాలెం శ్రీనివాసరెడ్డి, వెంకురెడ్డి, ఆకుల జయకుమార్, అరికాటి వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలి

### పొదలకూరు సీ.ఐ రాం బాబు, ఎస్.ఐ డీ.రామకృష్ణ



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పొదలకూరు సీఐ రాం బాబు, ఎస్సై డీ.రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం పొదలకూరు పట్టణంలోని సంగం రోడ్డు కూడలి నుంచి గేట్ సెంటర్ వరకు, అలాగే మండలంలోని తాటిపర్తి, విరువూరు గ్రామాల్లో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవచ్చని, ఎవ్వరైనా అడ్డంకులు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసుశాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తోందన్నారు. బీఎస్ఎఫ్ జవాన్లతో కలిసి పట్టణంలో ఫ్లాగ్మార్చ్ నిర్వహించి,ఓటర్లకు భరోసా కల్పిస్తూ ర్యాలీ నిర్వహించామన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ రాం బాబు, ఎస్సై రామకృష్ణ, బీఎస్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20వ డివిజన్ లో 3వ విడత ఎన్నికల ప్రచారం .



**నెల్లూరు న్యూస్:**నెల్లూరు లోని 20వ డివిజన్ లో ఆదాల ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా 20/1 20/2 సచివాలయం పరిధి నాయకులు, 40 మంది కార్యకర్తలు 3వ విడత 6వ రోజు ఎన్నికల ప్రచారం పూర్తి చేయడం జరిగింది. గురువారం సాయంత్రం 5-00 గం నెల్లూరు రూరల్ య.ఎల్.ఏ అభ్యర్థి మంచి వ్యక్తి అభివృద్ధి ప్రదాత ఆదాల ప్రభాకర్ రెడ్డికి , నెల్లూరు యంపి గా పోటీ చేస్తున్న వేనంబాక విజయసాయిరెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 20వ డివిజన్ వై.సి.పి నాయకులు, అభిమానులు ఆదాల అన్నకి మద్దతుగా కొండాయ పాళెం మెయిన్ రోడ్,ఎరుకల పాళెం మెయిన్ రోడ్,కొండాయ పాళెం గిరిజన కాలనీ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగింది. ఈ రోజుతో 20/1, 20/2 సచివాలయాల పరిధి లో డోర్ టు డోర్ పాంప్లెట్ ఇచ్చి 3వ విడత ఎన్నికల ప్రచారం పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వై.ఎస్.ఆర్.సిపి సేవాదల్ సెక్రటరీ,20వ డివిజన్ ఇంఛార్జ్ రావు శ్రీనివాసరావు , జిల్లా మహిళా కార్యదర్శి పోతురాజు రమాదేవి,ఆరుగుంట రాజారెడ్డి,వాకాటి వెంకట రామిరెడ్డి, చెవిరెడ్డి గోపాల్ రెడ్డి,పోలంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి,పోచారెడ్డి హరి రెడ్డి,శివప్రసాద్ రెడ్డి,పోతురాజు చంద్ర శేఖర్,గడ్డం రఘురామయ్య,కోవూరుప్రకాష్, గద్దే అబ్రహం,రూపేష్,( శీనివాసులు రెడ్డి,నాగమణి,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# వ్యూహాత్మకంగా నారాయణ అడుగులు

**- టీడీపీలోకి రోజురోజుకు పెరుగుతోన్న వలసలు**
**- నెల్లూరు గోమతినగర్ క్యాంప్‌కార్యాలయం చేరికలతో సందడి**
**- వందలాది మందిగా తరలివచ్చి టీడీపీలో చేరిన అభిమానులు**
**- టీడీపీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డాక్టర్ పొంగూరు నారాయణ**
**- నాయకులందరికీ సముచితస్థానం కల్పిస్తామని భరోసా**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** తెలుగుదేశంపార్టీ విధివిధానాలతో పాటు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మంచితనం మెచ్చిన పలువురు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ టీడీపీలో చేరేందుకు భారీగా ముందుకొస్తున్నారు. టీడీపీలో చేరికల సందర్భంగా నెల్లూరు నగరం గోమతినగర్‌లోని క్యాంప్ కార్యాలయం సందడి వాతావరణం నెలకొంది. గురువారం పలువురు డాక్టర్ పొంగూరు నారాయణ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. భారీగా విచ్చేసిన అభిమానులకు ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని నారాయణ భరోసా ఇచ్చారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో గెలుపే లక్ష్యంగా నారాయణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో... ప్రత్యర్థిపార్టీల అభ్యర్థులు తిరోగమనంలో పడ్డారు. ఈ సారి ఎన్నికల్లో ప్రజాధరణతో గెలిచి నెల్లూరును సర్వతోముఖాభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా ఉన్నామని నారాయణ ప్రజలకు మాటిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు నాయకత్వం కావాలని కోరుకుంటున్న వారంతా టీడీపీలో చేరుతుండడం సంతోషకరంగా ఉందన్నారు. గతంలో చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందితే... ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రరాష్ట్రం అప్పులపాలై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఇది గమనించిన ప్రజలు తెలుగుదేశంపార్టీ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో సిటీ ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

# బెదిరించేవాళ్ళు కావాలో... మంచిచేసేవాళ్ళు కావాలో. ఆలోచించండి



**-వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**
**- పల్లిపాలెం, వడ్డిపాలెం, మాదరాజు గూడూరు, కాకుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం**

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** ఎన్నికలకు ముందు సాధ్యంకాని బూటకపు హామీలను కోకొల్లలుగా ప్రజలకు ఇచ్చే ఎన్నికల స్టంట్ బాబు మాయమాటలు ప్రజలు నమ్మవద్దని నెల్లూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పల్లిపాలెం, వడ్డిపాలెం, మాదరాజు గూడూరు, కాకుపల్లి గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పేద ప్రజలు విద్య, వైద్యం, ఆరోగ్య అంశాలకు సంబంధించి గట్టి భరోసా ఇచ్చి అవినీతికి చోటు లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు సమర్థించి రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ,రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. ప్రశాంతతకు మారుపేరైన గ్రామాలలో శాంతియుత పరిపాలన అందించే మంచి వ్యక్తులు కావాలో... ప్రజలను బెదిరించే అరాచక శక్తులు కావాలో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. పేద ప్రజలకు వరం లాంటి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా మాదిరాజు గూడూరు పంచాయతీలోని వడ్డీపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుండి 30 కుటుంబాల వారు బెల్లంకొండ నాగభూషణం ఆధ్వర్యంలో ఉప్పు రామయ్య ఉప్పు లక్ష్మయ్య నెల్లూరు శ్రీధర్ నెల్లూరు వెంకటరామయ్య ఒలిపి పెంచలయ్య గుంజి కోటేశ్వరరావు నెల్లూరు అంజి కుమార్ తదితరులతోపాటు వారి బంధుమిత్రులు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అభివృద్ధిని ఆకాంక్షించి స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీలో చేరేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ వారందరిని వైసీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రెటరీ వై వి రామిరెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీ చరిబాబు యాదవ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గునపాటి రమేష్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, బద్దిపూడి రవీంద్ర పాల్గొన్నారు.

# 28వ డివిజన్లో కోటంరెడ్డికి బ్రహ్మరథం

**- రోడ్ షో కు అపూర్వ స్పందన**
**- మరొక్కసారి ఆదరించండి, 365 రోజులు మీ ముందు ఉండే వ్యక్తిని**
**- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలు తనను రెండుసార్లు మంచి మెజారిటీతో గెలిపించాలని మరొక్కసారి ఆదరించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్లో గురువారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వరువాత 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం వేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన కరెంటు బిల్లులు తగ్గిస్తామన్నారు. ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వందరూపాయల లాక్కునే దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. నేను, నా కుటుంబం మొత్తం నెల్లూరు రూరల్ ప్రజల్నే నమ్ముకొని ఉన్నామన్నారు.

మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిగా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నాడని నేను 24 %ఇ% 7 ప్రజలమధ్యనే నెల్లూరు రూరల్ లోనే ఉంటానన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్తలూరి సుందర బాబు, స్థానిక కార్పొరేటర్ చెక్క అహల్య, టీడీపీ నాయకులు చెక్క సాయి సునీల్, దొరబాబు, కాసా వరప్రసాద్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, తోట శోభారాణి, రఘురామయ్య, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, మునిశేఖర్ నాయుడు, రాజేష్, జంగం సుబ్బన్న, తోట దామోదర్, గుణపాటి సురేష్ రెడ్డి, పెంచలయ్య, మొగరాల సురేష్, బాలకృష్ణ, మోహన్ నాయుడు, కే.ఆర్. నాయర్, రాజశేఖర్, శివ, ఈశ్వర్ రావు, ప్రసన్న లక్ష్మి, గాయత్రి, పుష్పరాజ్, కిషోర్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యూహాత్మకంగా నారాయణ అడుగులు

**- టీడీపీలోకి రోజురోజుకు పెరుగుతోన్న వలసలు**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**తెలుగుదేశంపార్టీ విధివిధానాలతో పాటు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మంచితనం మెచ్చిన పలువురు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ టీడీపీలో చేరేందుకు భారీగా ముందుకొస్తున్నారు. టీడీపీలో చేరికల సందర్భంగా నెల్లూరు నగరం గోమతినగర్‌లోని క్యాంప్ కార్యాలయం సందడి వాతావరణం నెలకొంది. గురువారం పలువురు డాక్టర్ పొంగూరు నారాయణ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. భారీగా విచ్చేసిన అభిమానులకు ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని నారాయణ భరోసా ఇచ్చారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో గెలుపే లక్ష్యంగా నారాయణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో... ప్రత్యర్థిపార్టీల అభ్యర్థులు తిరోగమనంలో పడ్డారు. ఇది గమనించిన ప్రజలు తెలుగుదేశంపార్టీ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో సిటీ ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

## మద్యం డంప్ ల వెనకున్న అసలు డాన్ కాకాణి గోవర్ధన్ రెడ్డే

**సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**సర్వేపల్లి ఎమ్మెల్యేగా రెండో సారి ఎన్నికై, మంత్రిగా వెలగబెడుతున్నా కాకాణి గోవర్ధన్ రెడ్డి బుద్ధి మారలేదని, మళ్ళీ జనంతో చెత్త మందు తాగించి చంపేందుకు ప్రమాదకరమైన మద్యాన్ని ఊళ్లలోకి దించాడని మాజీ మంత్రి సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే సర్వేపల్లి నియోజకవర్గంలో రెండు డంప్ లు ముత్తుకూరు మండలం పంటపాళెం, మరొకటి పొదలకూరు మండలం విరువూరులో దొరికిన విషయం తెలిసిందేనని తెలిపారు. గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన లేఖర్ల సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పంటపాళెంలో మద్యంతో చిక్కిన మారు సుధాకర్ రెడ్డి వైసీపీ కీలక నేతే కాక కాకాణి గోవర్ధన్ రెడ్డికి వ్యాపారంలోనూ టోల్ గేటులోనూ భాగస్తుడని, సుధాకర్ రెడ్డి వద్ద 4,232 మద్యం సీసాలు దొరికాయన్నారు.వాటిలో వైట్ హాల్ తో పాటు సర్వేపల్లి ఎస్.ఎన్.జే డిస్టలరీలో తయారయ్యే రాయల్ ప్యాలెస్ సీసాలున్నాయని, పొదలకూరు మండలం విరువూరులో వైసీపీ నేత చిర్ల రాజగోపాల్ రెడ్డి రైసుమిల్లులో 2069 బాటిళ్లు చిక్కాయన్నారు. పంటపాళెంలో సుధాకర్ రెడ్డితో పాటు ఆయన డ్రైవర్లను కేసులో బుక్ చేశారు. విరువూరులో రైసుమిల్లు యజమాని రాజగోపాల్ రెడ్డితో పాటు కాపాలదారుపైనా కేసు కట్టారన్నారు. ఆ 6300కి పైగా మద్యం సీసాలు ఎవరి ప్రయోజనాల కోసం తెచ్చారనే అంశంపై అధికారులు దృష్టి సారించకపోవడం సరికాదన్నారు.కల్తీ మద్యం కేసుల్లో కాకాణికి సహ నిందితులుగా పాండిచేరి, బెంగళూరు, చెన్నై, గోవాకు చెందిన మద్యం మాఫియా డాన్లు ఉన్నారని,చెన్నైకి చెందిన ఇంటర్నేషనల్ స్మగ్లర్ అప్పూ ఇదే కేసులో జైలులో ఉంటూ ప్రాణాలు కోల్పోయాడన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆమె నెల్లూరు జిల్లాలో విధులు నిర్వర్తించేందుకు అవకాశమే లేదని ,నిబంధనలు ఉల్లంఘించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఏ అధికారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు.